కుంటాల : ఓలాలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుభీర్ : కస్రలో..

లోకేశ్వరం : మాట్లాడుతున్న పడకంటి రమాదేవి

పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- రోడ్ షోలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి
- ముథోల్ గులాబీమయం
- భారీగా తరలివచ్చిన ప్రజలు
- ఊరూరా ఉధృతమైన ప్రచారం

భైంసాటౌన్ : పాలంలో ఓటు అభ్యర్థిస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు

తానూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి

భైంసా : బీఆర్ఎస్‌లో చేరిన వారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్, నవంబర్, 11 : సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ముథోల్‌లో రోడ్ షో నిర్వహించారు. ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమా నికి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్త లు హాజర య్యారు. దీంతో మండల కేంద్రం గులాబీ మయంగా మారింది. తెలంగాణ అభివృద్ధి పథకా లపై ఏర్పాటు చేసిన పాటలపై ప్రజా ప్రతినిధులు, యువకులు నృత్యాలు చేస్తూ రోడ్ షో నిర్వహిం చారు. వందలాది కార్యకర్తలు తరలివచ్చి హ్యాట్రిక్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అంటూ నినా దాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సుపరిపాలన వైపు ఉండాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

పలువురి చేరిక

ముథోల్ డీఎం ఫంక్షన్ హాల్‌లో వివిధ పార్టీల కు చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండ ల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, నాయకులు ఎజాజొద్దీన్, సమీ ఉల్లాఖాన్, భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, బ్రహ్మణ్‌గావ్ సర్పంచ్ రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మగ్దుమ్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించండి

భైంసా, నవంబర్ 11 : నియోజకవర్గం అభి వృద్ధి కోసం తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలి పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి పేర్కొన్నారు. భైంసాలోని సంజీవ్ రెడ్డి ఫ్యాక్టరీ లో శుక్రవారం కుభీర్ మండలానికి చెందిన మైనార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకా లకు ఆకర్షితులై పెద్ద ఎత్తున్న బీఆర్ఎస్‌లో చేరుతు న్నారన్నారు. కుభీర్ బీఆర్ఎస్ నాయకులు ఎన్నెల అనిల్, విలాస్ గాదేవార్ తదితరులు ఉన్నారు.

హంపోలి (కే)లో ప్రచారం..

భైంసాటౌన్, నవంబర్11 : మండలంలోని హంపోలి (కే) గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఇంటింటా ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి, పలువురు బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు మహిళలు మంగళహారతులు, బతుకమ్మ ఆడుతూ ఘన స్వాగతం పలికారు. గ్రామానికి ఆనుకొని ఉన్న చేనులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఓట్లను అభ్యర్థించారు. అనంతరం హంపోలి (కే) నుంచి మాటేగాం వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వ హించారు. స్థానిక సర్పంచ్ షిందే ప్రసాద్, వైస్ ఎంపీపీ గంగాదర్, గణేశ్ పటేల్, సంజీవ్ పటేల్, రాందాస్, భూమేశ్, వెంకట్ రెడ్డి, మండల బీఆర్ ఎస్ అధ్యక్షుడు భూమారెడ్డి, రాంకుమార్, మధు సూదన్ రెడ్డి, సచిన్ పటేల్, వైద్యనాథ్, ముత్యం రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, సతీశ్, దుప్పె గణేశ్, బొబ్బిలి శ్రీనివాస్, ముత్యం, ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీలు నర్సారెడ్డి, మాణిక్ రావు, ఉప సర్పంచ్ దగ్డే ఈశ్వర్, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, నాయకులు పోతన్న, అమేందర్ రెడ్డి, రావుల పోశెట్టి, చంద్రకాంత్ పాల్గొన్నారు

కుంటాలలో..

కుంటాల, నవంబర్, 11: మండలంలోని ఓలా గ్రామపంచాయతీ పరిధిలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. గడపగడపకు మానిఫెస్టోను అందిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యకర్తలు ర్యాలీ నిర్వహిం చారు. పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్లపల్లి గంగామణి బుచ్చన్న, గ్రామ ఖనీష్ ఫాతిమా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముజిగే ప్రవీణ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, నాయకులు ఎగ్గాం గణేశ్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు ఒడ్నం అనిల్, దత్తు, శ్రీనివాస్ భోగ లక్ష్మణ్, అహ్మద్, డీ వెంకటేశ్, హైమద్ పాషా, గైని సాయి కుమార్, మధు, దాసరి కిషన్, జుట్టు మహేందర్, గొనే గజ్జారాం, పెద్దింటి పోశెట్టి, సదాశివ్ పటేల్, ఉమ్రి శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం, మల్లేశ్‌గౌడ్, సునీల్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, నవంబర్ 11 : కస్ర, కస్ర తండా, కుప్టి, వర్నిలో మండల అధ్యక్షుడు ఎన్నీల అనిల్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూం రాజేశ్వర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు, బీడి కార్మికు లు వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాయకులు సూది రాజన్న, శంకర్ చౌహాన్, ఎస్కే అహ్మద్, దిగంబర్ పటేల్, సంజయ్ చౌహాన్, జీ రమేశ్, సిద్ధం వివేకానంద, శేరి సురేశ్ గోనె కల్యాణ్, ఆనంద్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌లో..

లోకేశ్వరం, నవంబర్, 11 : అబ్దుల్లాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, పడ కంటి రమాదేవి, కిరణ్ కొమ్రెవార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్ రావు, అబ్దుల్లాపూర్ సర్పంచ్ రమణ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్య క్షుడు భుజంగ్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

తానూర్, నవంబర్ 11 : బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి పేర్కొన్నారు. శనివారం ఝరి(బీ), ఝరితండా, వడ్‌ఝరి, బోంద్రట్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయ కులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిం చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, కోఆప్షన్ సభ్యుడు గోవింద్ పటేల్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్ర కాంత్‌యాదవ్, సర్పంచ్‌లు బాలాజీ, అబ్దుల్ గనీ, కదం సంతోష్, ఎంపీటీసీ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివా స్‌రెడ్డి, మౌలాఖాన్, బండారే పోశెట్టి, మేకల దేవీదాస్, అరల్ దేవీదాస్, కేశవ్, రోహిదాస్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో దీపావళి సందడి

పూజా సామగ్రి, ప్రమీదలను విక్రయిస్తున్న వ్యాపారులు

భైంసా, నవంబర్ 11 : దీపావళి పండుగను పురస్కరించుకొని భైంసా మార్కెట్ కళకళలాడు తున్నది. రకరకాల ప్రమీదలు, బొమ్మలు, అమ్మ వారి విగ్రహాలు, పూలు, పండ్లు, టపాసుల దుకా ణాలు వెలిశాయి. దీపావళి పూజా సామగ్రి కొను గోళ్లతో శనివారం మార్కెట్ సందడిగా మారింది. పూల కు డిమాండ్ పెరిగింది. రూ. 80 నుంచి 100 వరకు ధర పలుకుతున్నది.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

భైంసా, నవంబర్ 11: భైంసాలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని శనివారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయి నాథ్ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చదువుతో పాటు ఆటల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంత రం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు.

ముగిసిన సప్తాహ వేడుకలు

కుభీర్, నవంబర్ 11 : మండలంలోని పార్డి(కే) గ్రామంలోని శ్రీదక్షిణముఖి ఆంజనే యస్వామి ఆలయంలో గత ఏడు రోజులుగా కొనసాగిన తాళ సప్తాహ వేడుకలు శనివారం మహా అన్న ప్రసాద వితరణతో ఘనంగా ముగి శాయి. స్థానిక సర్పంచ్ ఆకుల గంగాధర్, వీడీసీ అధ్యక్షుడు బందెల శంకర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దొంతుల రాములు, వీఎస్ఎస్ మాజీ చైర్మన్ సింధే చంద్రశేఖర్ పటేల్, మాజీ సర్పంచ్ మెంచు పోశెట్టి, సహకార సంఘం సీఈవో ఎగ్గం క్రాంతి కుమార్, ఆయా గ్రామాల భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

భైంసాటౌన్, నవంబర్ 11 : మండలంలోని మహాగాం గ్రామంలో శనివారం రూరల్ సీఐ వైలు ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, కుభీర్ ఎస్ఐ షరీఫ్, కుంటాల ఎస్ఐ హన్మండ్లు సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

భైంసా, నవంబర్ 11 : భైంసాలోని భోకర్ చౌరస్తాలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తు లు ద్విచక్రవాహనాన్ని దగ్ధం చేశారు. మధ్య ప్రదేశ్‌కు చెందిన ముఖేశ్ స్వెటర్లు అమ్ముతుం టాడు. దుకాణం మూసివేసి పడుకున్నాడు. ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు నిప్ప టించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు ను పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.